ఓటు హక్కు మన బాధ్యత

జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కుపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.

- సాక్షి, నెట్‌వర్క్


ఇబ్రహీంపట్నం: ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీఓ అనంతరెడ్డి


ఆమనగల్లు: ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు


యాచారం: ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు



ఆమనగల్లు: ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది



తుర్కయంజాల్: మున్సిపల్ కార్యాలయంలో..


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు


ఇబ్రహీంపట్నం: నూతన ఓటర్లను సన్మానిస్తున్న ఆర్డీఓ అనంతరెడ్డి


ఇబ్రహీంపట్నం: అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు


మంచాల: అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కడ్తాల్: గ్రామాల అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని గానుగుమార్ల తండాలో రూ.6 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ హంశమోత్యానాయక్‌తో కలిసి వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంశమోత్యానాయక్, ఎంపీఓ మధుసూదనాచారి, ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండునాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని చౌదర్‌పల్లికి చెందిన మల్లం మల్లేశ్‌గౌడ్ (36) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. గురువారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ భగ్‌వాన్‌రెడ్డి, సర్పంచ్ చంద్రయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. భగ్‌వాన్‌రెడ్డి రూ.3000, సర్పంచ్ రూ.2000 ఆర్థికసహాయం అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.దేశ్యానాయక్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్.శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జె.లచ్చు, ఉపాధ్యక్షులుగా ఆర్.శ్రీరాములు, ఎన్.హన్య, ఎస్.లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.శ్రీనునాయక్, కె.దాసు, ఎన్.బాలు, కోశాధికారిగా ఎన్.బూరో, కార్యదర్శులుగా ఎం.వెంకట్‌రామ్, వి.ఫెలా, శ్రీను, ఆర్.పాండు. భీముడు, సంయుక్త కార్యదర్శులుగా రవి, ఎ.శ్రీను, సామెల్, రామ్‌లాల్, కార్యవర్గ సభ్యులుగా జె.రఘు, ఆర్.విజయ్, జె.చంద్రు, ఆర్.లచ్చ్య, బి.బాలా, కె.గోపాల్, ఆర్.చందు, ఇ.వాల్యా, కె.రాములు, ఎన్.సోమ్లా, ఎన్.రవి, జె.లచ్చిరాం, గొల్ల రాములు, మురళీను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌నాయక్, రాగ్యానాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి


క్రీడాకారులతో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నిర్వహించిన క్రీడాపోటీలను స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, జంగయ్య, శరత్‌చంద్ర, పీఈటీ చంద్రమోహన్, స్థానిక నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు పద్యాల పోటీలు


విజేతలకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

మంచాల: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల మోడల్ స్కూల్‌లో వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం తెలుగు పద్యాల పోటీలు నిర్వహించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మన సాహిత్యాన్ని మరిచిపోరాదనినారు. ఫౌండేషన్ ప్రతినిధులు హరినాథ్‌రెడ్డి, ఉషారాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఐక్యతా' సేవలు అభినందనీయం

సర్పంచ్ భారతమ్మ


మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఈ స్కాన్ అండ్ లెర్నింగ్ డిజిటల్ కంటెంట్ పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్‌తో కలిసి ఫౌండేషన్ నిర్వాహకులు ఈ పుస్తకాలను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని 10 వతరగతి విద్యార్థులు మెరుగ్గా రాణించేందుకు ఐక్యతా ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, నాయకులు విఠలయ్యగౌడ్, రమేష్‌గౌడ్, నర్సింహారెడ్డి, నర్సింహగౌడ్, యాదయ్య, శివ, పాఠశాల చైర్మన్ రవి, ఫౌండేషన్ సభ్యులు రఘు, లింగం తదితరులు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

సీఐ ఆంజనేయులు


సీఐని సన్మానించిన నాయకులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులును గురువారం స్థానిక నేతలు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతం బాల్‌రాజ్, ఆ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎన్ను గోవర్ధన్‌రెడ్డి, వర్తక సంఘం నాయకులు నెల్లి కుమార్, జమీర్, సయ్యద్, సాదిక్, అలీ, మునీర్, రమేష్ తదితరులు సీఐని కలిసి ఘనంగా సన్మానించారు. సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకారం కావాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవ్వరినైనా ఉపేక్షించేదిలేదని.. వారిపట్ల చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మారయ్య, రామకృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యాసాధికారత సాధించాలి

ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి


బహుమతులు అందిస్తున్న సీడీపీఓ సక్కుబాయి

ఆమనగల్లు: బాలికలు విద్యాసాధికారత సాధించాలని ఆమనగల్లు ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి ఆకాంక్షించారు. ఆమనగల్లు మండలం రాంనుంతలలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సోన శ్రీనునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులకు జాతీయ బాలికా దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. అనంతరం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. లింగ వివక్షత, బాలికా విక్రయాలు, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సీడీపీఓ సక్కుబాయి మాట్లాడుతూ.. 'ఆడపిల్లని పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం' అని పిలుపునిచ్చారు. బాలికలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ ఎంపీటీసీ సరిత పంతునాయక్, కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భిక్షశబరి, జయమ్మ, పార్వతి, పద్మ, మమత, కవిత, బాలమణి, తిరుమల తదితరులు ఉన్నారు.

నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు

చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ


సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

తుర్కయంజాల్: తెలంగాణ రాష్ట్ర ఉపాధి, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటి కౌన్సిల్ సంయుక్తంగా తుర్కయంజాల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి సదస్సుకు అపూర్వ స్పందన లభించింది. సుమారు 150 మంది మహిళలు ఈ సదస్సుకు హాజరయ్యారు. పలువురు వక్తలు ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రసంగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రశాంతి, కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి అభివృద్ధికి కృషి

చైర్మన్ అబ్దుల్లా సాదీ


సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న అబ్దుల్లా సాదీ

పహాడీషరీఫ్: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో జల్‌పల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాదీ అన్నారు. ఎర్రకుంటలోని 1వ వార్డులో రూ.40 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కౌన్సిలర్ దిల్రుసా హసన్ షాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జల్‌పల్లిని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బస్తీకి రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు వేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హుస్సేన్, దయానీ, ఇబ్రహీం, మహ్మద్ పాల్గొన్నారు.

యాసంగి పంటల పరిశీలన

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతలలో రైతులు సాగుచేసిన యాసంగి పంటలను గురువారం మండల వ్యవసాయాధికారి అరుణకుమారి పరిశీలించారు. రాంనుంతల గ్రామంలో రైతులు వేసిన వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అధిక దిగుబడులకు, చీడపీడల నివారణలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను గురువారం తహసీల్దార్ లలిత, వ్యవసాయాధికారి అరుణకుమారి తనిఖీ చేశారు. ఆయా షాపుల్లో ఉన్న స్టాకును పరిశీలించారు. ఎప్పటికప్పుడు స్టాకు వివరాలను, అమ్మకాల వివరాలను ఈపాస్‌లో నమోదు చేయాలని వ్యాపారులకు సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై అడిషనల్ కలెక్టర్ రివ్యూ

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 2024–25 సంవత్సరానికిగాను బడ్జెట్ ప్రతిపాదనలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీంద్రసాగర్ సమక్షంలో వివిధ సెక్షన్ అధికారులతో బడ్జెట్ ప్రతిపాదిత ఆయా అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ రాబడి, ఖర్చులు, వివిధ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం గురించి వివరాలు సేకరించారు. వివిధ పద్దులతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను కమిషనర్ రవీంద్రసాగర్ అదనపు కలెక్టర్‌కు వివరించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య

ఇబ్రహీంపట్నం: ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య కోరారు. ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో 'రోడ్ అండ్ సేఫ్టీ' మాసోత్సవాల్లో భాగంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలని, త్రిపుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. లైసెన్స్ లేనిదే వాహనాలు నడపరాదన్నారు. రోడ్డుపై ఏదిశగా వెళ్లాలి, మలుపుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిగ్నల్స్ జంప్ నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబెల్లి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. క్విజ్ కాంపిటేషన్‌ను నిర్వహించారు.

రైతులకు న్యాయం చేస్తాం

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల పెద్ద చెరువును ఆయకట్టు రైతుల విజ్ఞప్తి మేరకు గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులోని నీటిని బయటికే పంపించేందుకు రైతులు, అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు న్యాయం చేస్తానన్నారు. ఇరిగేషన్ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం


నూర్ కయాస్ (ఫైల్)

పహాడీషరీఫ్: యువతి అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. బర్మా దేశానికి చెందిన సితార బేగం శరణార్థులుగా కుటుంబం కలిసి బాలాపూర్ రాయల్ కాలనీలో నివాసం ఉంటుంది. సితార బేగం చిన్న కుమార్తె నూర్ కయాస్ (18) ఈ నెల 15వ తేదీ నుంచి కనిపించలేదు. కుటుంబసభ్యులు యువతి ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో గురువారం తల్లి పోలీసులను ఆశ్రయించింది. ఆచూకీ తెలిసిన వారు 87126 62366 నంబర్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

అదనపు డబ్బులు వసూలు చేయొద్దు

మీసేవ నిర్వాహకులతో తహసీల్దార్ సమీక్ష


మీసేవ కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్

తలకొండపల్లి: మీసేవ కేంద్రాల్లో అందించే సేవలకు ప్రభుత్వం నిర్ణయించినదానికంటే అదనంగా డబ్బులు వసూల్ చేయరాదని తహసీల్దార్ రంగారెడ్డి అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం మీసేవ కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందితో తహసీల్దార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి మీసేవా కేంద్రంలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రేట్ చార్ట్‌ను పెట్టాలన్నారు. ప్రభుత్వం సూచించిన దానికంటే అదనంగా డబ్బులు వసూల్ చేసినట్లు తెలిస్తే వారి ఆథరైజేషన్ రద్దు చేయడానికి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని హెచ్చరించారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి


సీఐ రాజశేఖర్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

మాడ్గుల: మండల పరిధిలోని కలకొండ గ్రామంలోని ప్రధాన రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయలని మాడ్గుల పీఎస్ సీఐ రాజశేఖర్ గౌడ్, మండల తహసీల్దర్ నిరంజన్‌ను గ్రామస్తులు కలసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు లేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆమనగల్లు నుంచి ఇర్విన్ రహదారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉందని.. స్పీడ్ బ్రేకర్లు లేక అతివేగంతో వచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుపైనే పాఠశాల ఉండటంతో విద్యార్థులకు పాఠశాలకు వెళ్లాలన్నా ఇబ్బందిగా మారిందని వారు వివరించారు. అధికారులు స్పందించి వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో బాలరాజుగౌడ్, ఎల్లికంటి సైదులు, డోంకి శ్రీనివాసులు, గోరిట్ల మల్లేష్, మహబుబ్ ఆలి, రాజు, వెంకటేశ్, నవీన్, రాములు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం

రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్


ఇంటిని ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని గానుగుమార్లతండా పంచాయతీ పరిధిలోని కానుగుబావితండాకు చెందిన నిరుపేద కొర్ర రవి కుటుంబానికి సొంత ఇళ్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురయ్యారు. గతంలో కానుగుబావితండాలో పర్యటించిన సందర్భంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ దశర థ్‌నాయక్, రవి కుటుంబానికి ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ఇంటి నిర్మాణం పూర్తిచేయించారు. గురువారం దశరథ్‌నాయక్ ఆ ఇంటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంశమోత్యానాయక్, ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండునాయక్, చందర్, రాజు, రవి, కిషన్ తదితరులు ఉన్నారు.

పూజారి కుటుంబానికి అండగా..

రూ.1.80 లక్షలు అందజేసిన గ్రామస్తులు


శ్రీరామమూర్తి శర్మ కుటుంబానికి నగదు అందజేస్తున్న మాజీ పాలకవర్గం

ఇబ్రహీంపట్నం రూరల్: లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పూజారి కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. మాజీ దేవాలయ కమిటీతో పాటు భక్తులు, గ్రామస్తులు దాతృత్వం చాటుకున్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ పూజారి మాడ్గుల శ్రీరామ మూర్తి శర్మ ఈనెల 12న మృతి చెందాడు. గత 40 సంవత్సరాలుగా గ్రామంలో నరసింహ స్వామికి పూజలు అందించిన పూజారి అకాల మరణం పట్ల గ్రామస్తులు చలించిపోయారు. ఆయన కుటుంబానికి అండగా నిలవాలని కోరుతూ కౌన్సిలర్ వనం శ్రీనివాస్, గ్రామపెద్దలు కలిసి దహన సంస్కారాలు నిర్వహించారు. దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ లోతుకుంట జనార్ధన్‌గౌడ్, మాజీ సెక్రటరీ లక్కరాజు శ్రీనివాస్‌రావు ఇతర కమిటీ సభ్యులతో కలిసి అందరి సహకారంతో సమకూర్చిన రూ.1.80 లక్షల నగదును గురువారం పంతులు కుటుంబానికి అందజేశారు. దూర్గమాత కమిటీ సభ్యులు రూ.30 వేలు, టెంటు ఖర్చు కాకి నగేష్ 13రోజులు మినరల్ వాటర్ అందజేశారు. పురోహితం చేస్తూ గ్రామంలో ఉండాలని కుటుంబ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వనం శ్రీనివాస్, మేకల వెంకట్‌రెడ్డి, లోతుకుంట జగన్, రుద్ర శంకర్, పల్లా పురుషోత్తం, కాకి రాములు, శిగ సత్తయ్య, గుబ్బరాజు, చంద్రశేఖర్‌చారీ, లక్కరాజు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ


విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. స్థానిక నాయకులు చిన్న నరసింహ, కంబాలపల్లి మదన్ పాల్‌రెడ్డి, శ్యాంసుందర్, వంగూరి వెంకటేశ్, వంగూరి శ్రీశైలయాదవ్ రూ.1.25 లక్షల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్‌లను 200 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మధుసూదన్‌యాదవ్, జంగయ్య, వెంకటేశ్, రాఘవేందర్, నరేశ్, నందిగామ శ్రీకాంత్, వినోద్, ఉపాధ్యాయులు కుమార్, శ్రీనివాసులు, హరి, సుచరిత, గణేశ్, యాదీశ్వర్ పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386